జగనన్న పాలనతోనే రాష్ట్రం సుభిక్షం

● గడపగడపకు మన ప్రభుత్వంలో జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ



సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

కంచిలి: జగనన్న ప్రభుత్వ పాలనతోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, పూర్తిస్థాయి అభివృద్ధి సాధ్యపడుతుందని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. కంచిలి మండలం కేసరపడ సచివాలయం పరిధిలో జక్కర గ్రామంతోపాటు బెల్లుపడ పంచాయతీలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం ద్వారా వర్తించిన పథకాలు, ప్రయోజనాలు, ప్రభుత్వ విధానాలు, గతం-ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పాలన వ్యత్యాసాలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడంతోపాటు స్థానిక సమస్యలు అడిగి తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టారు. మరింత మెరుగైన పాలన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోనే సాధ్యమవుతుందని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, బెల్లుపడ సర్పంచ్ అయుధం జయరాం, మెండ ప్రకాశరావు, కప్పల యుగంధర్, రంగాల దీనబంధు, దేశెట్టి దాలిబంధు, తలగాన సంతోష్, ఇప్పిలి నీలయ్య తదితరులు పాల్గొన్నారు.

హామీలన్నీ అమలు చేసిన ఘనత సీఎం జగన్‌దే..



టెక్కలి: ఎన్‌టీఆర్ కాలనీలో పథకాల లబ్ధి వివరిస్తున్న దువ్వాడ వాణి

టెక్కలి: సింగిల్ పేజీ మేనిఫెస్టోతో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. టెక్కలి గ్రామ సచివాలయం-1 పరిధిలో ఎన్‌టీఆర్ కాలనీ, శ్రీనివాసానగర్‌లో సోమవారం గడపగడపకూ మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా 'ఫ్యాన్' ప్రభంజనం మరోసారి చరిత్ర సృష్టించనుందని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆట్ల సరోజనమ్మ, పీఏసీఎస్ చైర్‌పర్సన్ సత్తారు సత్యం, మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఎస్.శంకర్, వాణి కుమార్తె డాక్టర్ దువ్వాడ హైందవిమోహన్, నాయకులు జి.అప్పలరెడ్డి, డి.శ్రీను, వి.అశోక్, టి.లోకేష్, ఎస్.మోహన్, సీహెచ్.బాలకృష్ణ, ఎం.శివరావ్, ఎ.రాహుల్, గంతాయత్, డి.కూర్మారావు, పి.శ్రీను, బి.రాజేష్, కె.అప్పన్న, వి.ఆదినారాయణ, సర్పంచ్‌లు జి.మోహన్‌రెడ్డి, ఎం.శంకర్, కె.కామేష్, గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

టీడీపీ పతనానికి ఉప ఎన్నికల ఫలితాలే నిదర్శనం



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దువ్వాడ వాణి

● వైఎస్సార్ సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి

టెక్కలి: ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో ప్రజలంతా టీడీపీకి తగిన గుణపాఠం చెప్పారని.. ఈ ఫలితాలతో గ్రామ స్థాయిలో టీడీపీ శూన్యంగా మారిందని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులతో కలిసి సోమవారం టెక్కలిలో విలేకరులతో మాట్లాడారు. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎటువంటి బలం లేకుండా నీరుగారిపోయిన టీడీపీకి ఇప్పుడు ఉప ఎన్నికల ఫలితాలతో క్షేత్ర స్థాయిలో గల్లంతయ్యిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో పారదర్శకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధితో ప్రజలంతా వైఎస్సార్‌సీపీకే మద్దతు తెలియజేస్తున్నారనడానికి ఉప ఎన్నికల ఫలితాలే నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యంగా టెక్కలి నియోజకవర్గంలో టీడీపీ పరిస్థితి శూన్యంగా మారిందన్నారు. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడుకు సొంత నియోజకవర్గంలోనే గ్రామ స్థాయిలో పట్టుకోల్పోయేలా ప్రజలు గుణపాఠం చెప్పారని తెలిపారు. ఇవే ఫలితాలు రానున్న సార్వత్రిక ఎన్నికలు పునరావృతమవుతాయని చెప్పారు. సీఎం జగన్ పాలనలో ఓ వైపు సంక్షేమ పథకాలు అందజేస్తూ మరో వైపు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయని తెలిపారు. ఒకప్పుడు సంక్షేమ పథకం అందాలంటే నాయకులు, మండల అధికారుల చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. ఇప్పుడా పరిస్థితి లేకుండా ప్రజల ఆత్మగౌరవానికి అనుకూలంగా లబ్ధిదారుల ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో టెక్కలి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీకి భారీ విజయాన్ని అందించేందుకు ప్రజలు కచ్చితమైన నిర్ణయాన్ని తీసుకున్నారని తెలిపారు. సమావేశంలో టెక్కలి ఎంపీపీ ఆట్ల సరోజనమ్మ, పీఏసీఎస్ చైర్‌పర్సన్ సత్తారు సత్యం, నాయకులు కె.ధర్మారావు, బార్నాన బాబూరావు, మెండ మోహిని, అంగ ధనలక్ష్మి, పల్ల కృష్ణారావు, వెంకటరమణ, మెండ భాస్కర్, చిన్నబాబు, మధు, పి.శ్రీను, జి.ఢిల్లేశ్వరరావు, పి.అచ్చయ్య, ఎస్.మోహన్, బి.సూర్య, వి.ఆదినారాయణ, పి.శివ, సర్పంచ్‌లు ఆర్.జయమోహన్, జి.మోహన్‌రెడ్డి, ఎం.శంకర్, కె.కామేష్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

9న జాతీయ లోక్ అదాలత్

టెక్కలి: టెక్కలి కోర్టు సముదాయంలో సెప్టెంబర్ 9న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి సీనియర్ సివిల్ జడ్జి జె.శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ కేసుల్లో కక్షిదారులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పల్లెల అభివృద్ధే ధ్యేయం



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ పుష్ప

ఇచ్ఛాపురం రూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, పంచాయతీ స్థాయిలో ప్రతి పల్లె అభివృద్ధి చెందుతుందని ఎంపీపీ బోర పుష్ప అన్నారు. సోమవారం పాయితారి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం నిధులు రూ.6లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని పంచాయతీల్లోనూ సీసీ రోడ్లు వేసి స్మార్ట్ విలేజ్‌లుగా తీర్చిదిద్దుతామని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ లలితా ప్రియా నాయక్, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, రంగాల కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

స్పందన సమస్యలకు తక్షణ పరిష్కారం

మందస: ప్రజల కోసం ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమంలో సమస్యలు తక్షణమే పరిష్కారమవుతాయని తహసీల్దార్ బడే పాపారావు, ఎంపీడీఓ వాయలపల్లి తిరుమలరావు అన్నారు. మందసలో సోమవారం స్పందన నిర్వహించి వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి జి.నాగరాజు, ఈఓపీఆర్‌డీ కె.జయప్రకాశ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సీహెచ్ రామలక్ష్మి, హౌసింగ్ వర్క్స్ ఇన్‌స్పెక్టర్ పైల సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



కొండివీధిలో సీసీ రోడ్డు పనులు

పలాస: బ్రాహ్మణతర్లా గ్రామంలోని కొండివీధిలో సీసీ రోడ్డు పనులను పలాస పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టిబాబు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వంలో వచ్చిన నిధులు రూ.20లక్షలతో పనులను చేపడుతున్నామని చెప్పారు. పనులు మంజూరుకు కృషి చేసిన మంత్రి సీదిరి అప్పలరాజు, ఎంపీపీ ఉంగ ప్రవీణకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ బాడాన పుష్ప, ఉప సర్పంచ్ పొందర ఈశ్వరరావు, బడే లక్ష్మీ, మాజీ ఎంపీటీసీ దంతం వైకుంఠరావు, కోరాడ నాగరాజు, బాడాన నాగరాజు, ఉమేష్, ఉమ తదితరులు పాల్గొన్నారు.

సులభంగా చెత్త తరలింపు



హైడ్రాలిక్ వాహనాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ గిరిబాబు, కమిషనర్ నాగేంద్రకుమార్

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధిలోని 31 వార్డులో చెత్త సేకరణ కోసం నూతన హైడ్రాలిక్ వాహనం వచ్చిందని మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయానికి వచ్చిన నూతన వాహనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులు రూ.47 లక్షలతో ఈ వాహనం సమకూరిందన్నారు. చెత్త తరలింపు ఇక సులభతరమవుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్రకుమార్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మి, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల వితరణ



సరుకులు పంపిణీచేస్తున్న సంఘ సభ్యులు

కవిటి: బొరివంకకు చెందిన ఉద్దానం యూత్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం అదే గ్రామానికి చెందిన నిరుపేద సావిత్రిపురియాకు రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఉద్దానం యూత్ క్లబ్ నిర్వహిస్తున్న అసిరిపోలమ్మ అమృత కలశం పేరిట గౌరకల పూర్ణచందర్ కుమార్తె అన్విష పుట్టిన రోజు సందర్భంగా వారు అందించిన ఆర్థిక సాయంతో సరుకులు పంపిణీ చేసినట్టు అధ్యక్షుడు లొట్ల దీనబంధు తెలిపారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మెడికల్ సెంటర్‌కు రూ.లక్ష విరాళం

సోంపేట: సోంపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్మాణం చేపడుతున్న రోటరీ ఉద్దానం మెడికల్ సెంటర్‌కు రోటరీ ఎలెక్ట్ గవర్నర్ ఎం.వెంకటేశ్వర్లు లక్ష రూపాయల విరాళాన్ని సోంపేట రోటరీ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాసరావుకు సోమవారం అందజేశారు. ఈ సందర్భం రోటరీ గవర్నర్ మాట్లాడుతూ సోంపేట రోటరీ క్లబ్ ద్వారా అందిస్తున్న సేవలు ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి పి.వి.కృష్ణారావు, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

దివ్యాంగుడికి త్రీవీలర్ వితరణ



రాఘవేంద్రకు వాహనాన్ని అందిస్తున్న రోహన్‌కుమార్, అశోక్

కవిటి: మండలంలోని బి.గొనపపుట్టుగకు చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త, దివ్యాంగుడు ఆరంగి రాఘవేంద్రకు విశాఖపట్నంకు చెందిన ఉద్యోగి రోహన్ కుమార్ రూ.90,000 విలువైన త్రిచక్ర వాహనాన్ని వితరణగా సోమవారం అందించారు. రాఘవేంద్ర కాళ్లు సరిగ్గా పనిచేయకపోయినా చురుగ్గా తిరుగుతున్న స్థితిని గుర్తించిన చండిపుట్టుగకు చెందిన వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఎన్ని అశోక్, వైఎస్సార్ సీపీ నేత బొర్ర రమేష్, బొర్ర సురేష్‌లు రోహన్‌కుమార్ దృష్టికి రాఘవేంద్ర పరిస్థితిని వివరించి త్రిచక్రవాహనాన్ని అందజేయాలని కోరారు. ఈ మేరకు చండిపుట్టుగలో జరిగిన కార్యక్రమంలో బిగొనపపుట్టుగ సర్పంచ్ బద్రి ప్రకాష్, చండిపుట్టుగ గ్రామపెద్దలు రిటైర్డ్ అసోసియేట్ ప్రొఫెసర్ బొర్ర రామకృష్ణ, ఎన్ని దేవరాజు,నరసింహమూర్తి తదితరుల సమక్షంలో వాహనం అందించారు.

నెరవేరిన సొంతింటి కల



జగనన్న కాలనీలో ఇంటిని ప్రారంభించిన పిరియా సాయిరాజ్

కవిటి: మండల కేంద్రం కవిటి జగనన్న కాలనీలో ప్రభుత్వం అందించిన స్థలంలో నిర్మించిన కొత్త ఇంటిని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ సోమవారం ప్రారంభించారు. సొంతింటి కల నెరవేరినందుకు గృహ లబ్ధిదారు నెయ్యిల రజనీ,కృష్ణారావు దంపతులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు బి.రమణమూర్తి, దేవాడ దుర్యోధన తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



భూమిపూజ చేస్తున్న ఎంపీపీ డాక్టర్ నిమ్మనదాస్

సోంపేట: గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి గ్రామాలు అభివృద్ధి చేయడమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ అన్నారు. బారువ మేజర్ పంచాయతీలో రూ.5 లక్షల నిధులతో నిర్మించనున్న సి.సి రహదారికి ఎంపీపీ సోమవారం భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ టి.వాసుదేవు, సర్పంచ్ యర్ర రజనీ, వైస్ ఎంపీపీ గురాల శ్రీను, ఎంపీటీసీ తామాడ పద్మ, ఉప సర్పంచ్ రాజు, పార్టీ నాయకులు కర్రి సత్యం, మద్ది చిన్న, భువనేశ్వర్ పాణిగ్రాహి, అమర లోకనాథం, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల బైక్ ర్యాలీ

ఇచ్ఛాపురం: పురపాలక సంఘం పరిధిలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, ఇంజినీరింగ్ విభాగ సిబ్బంది కలిసి సోమవారం బైక్‌ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పురపాలక సంఘం కార్మికులు మాట్లాడుతూ తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో పురపాలక సంఘం అధ్యక్షుడు రమేష్ పట్నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

భూహక్కు పట్టాల పంపిణీ



లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేస్తున్న డీఎల్‌పీఓ రమణ, సర్పంచ్ సుశీల

వజ్రపుకొత్తూరు: గ్రామకంఠంలో ఇల్లు నిర్మించుకున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం జగనన్న శాశ్వత భూ హక్కు – భూ రక్ష పథకం ద్వారా శాశ్వత భూ హక్కు కల్పిస్తోందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని డీఎల్‌పీఓ ఐ.వి.రమణ అన్నారు. సోమవారం పాత టెక్కలి పంచాయతీ లింగాలపాడులో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. విక్రయాలకు, బ్యాంక్ రుణాలకు చెల్లుబాటు అవుతుందన్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ డిక్కల తిరుమలరావు, సర్పంచ్ తుంగాల సుశీల, ఎంపీటీసీ సభ్యుడు బాలక శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ జల్లు శశిభూషణరావు, ఎంఎంఎస్ అధ్యక్షురాలు జల్లు ఉషారాణి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ



భూమి పూజ చేస్తున్న ఎంపీపీ నీలవేణి, సర్పంచ్ భాస్కరరావు

వజ్రపుకొత్తూరు: పల్లెల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని ఎంపీపీ ఉప్పరపల్లి నీలవేణి అన్నారు. సోమవారం కొండవూరులో రూ.12 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న అంగన్‌వాడీ భవనానికి, రూ.2 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రహదారికి భూమిపూజ చేశారు. సర్పంచ్ కొల్లి భాస్కరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలిన శ్రీనివాసరావు, కాశీబుగ్గ ఐసీడీఎస్ పీఓ డి.శార్వాణి, మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, మాజీ ఎంపీటీసీ ఇప్పిలి అప్పన్న, యడ్ల శ్రీనివారావు, బూత్ కన్వీనర్ లండ సూర్యనారాయణ, అంగన్‌వాడీ కార్యకర్త మౌనిక, దట్టి నాగేశ్వరరావు, కె.సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ఇచ్ఛాపురం రూరల్ : మండలంలోని వివిధ గ్రామ సచివాలయం పరిధిలో ఖాళీగా ఉన్న వలంటీర్ల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఎంపీడీఓ ఎం.ఈశ్వరరావు సోమవారం ప్రకటనలో తెలిపారు. అరకబద్ర-1, బాలకృష్ణాపురం-1, బిర్లంగి-2, బొడ్డబడ-1, ఈదుపురం-2, హరిపురం- 1, కొళిగాం-1, కొతారి-1, లొద్దపుటి-2, మండపల్లి-1, పాయితారి-1 సచివాలయాల్లో ఖాళీలు ఏర్పడినట్లు పేర్కొన్నారు. అర్హులైన వారు ఈనెల 25 నాటికి సంబంధిత సచివాలయంలో దరఖాస్తులు అందజేయాలని, 26, 27వ తేదీల్లో దరఖాస్తుల పరిశీలన, 28, 29, 30, 31 తేదీల్లో ఎంపీడీఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలు, సెప్టెంబర్ 1 నుంచి నియామకపత్రాలు అందిస్తామని స్పష్టం చేశారు.

వార్డు మెంబరుకు అభినందనలు

పలాస: మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన 3వ వార్డు మెంబరు శిష్టు కుంతమ్మకు అదే గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. ఆమె వైఎస్సార్ సీపీ తరఫున ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో గ్రామానికి చెందిన లఖినాన కిషోర్, పలాస పి.ఎ.సి.ఎస్ అధ్యక్షుడు పైల చిట్టిబాబు, ఎంపీటీసీ జి.మోహన్‌రావు తదితరులు అభినందించారు.

సంక్షిప్తంగా...

పచ్చదనంతోనే ఆరోగ్యం



కోటబొమ్మాళి: మొక్కలు పెంచడం ద్వారా స్వచ్ఛమైన ఆక్సిజన్ విడుదలై తద్వారా మంచి ఆరోగ్యం పొందవచ్చునని బాలుర హైస్కూల్ హెచ్‌ఎం డి.గోవిందరావు అన్నారు. నేషనల్ గ్రీన్ కార్ప్స్ కార్యక్రమంలో భాగంగా సోమవారం విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఉపాధ్యాయులు సామ సంజీవరావు, ఎర్రంనాయుడు, హైమావతి పాల్గొన్నారు.

ఇంటింటికీ పలకరింపు



కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ 20వ వార్డులో మంగళవారం ఇంటింటికి పలకరింపు కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యుడు బమ్మిడి సంతోష్‌కుమార్ శివాజీనగర్, షిరిడీసాయివీధులలో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో గృహ సారథి బమ్మిడి సుధాకర్, బూత్ కన్వీనర్లు గజ్జి బాలయ్య, తిరునగరి శ్రీనివాసరావు, వలంటీర్ హనుమంతు రవికుమార్, ఆర్‌పీలు ఆదిలక్ష్మి, బొంగు లత తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ ప్రధాన రహదారి కేటీ రోడ్డులో రహదారి విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో మంగళవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. కేటీ రోడ్డు, మూడు రోడ్లు కూడలి, కాశీబుగ్గ సంత మైదాన ప్రాంతం, నెహ్రూనగర్, మేదరవీధి, చిన్నబ్రాహ్మణవీధి, పెద్ద బ్రాహ్మణ వీధి, పూజారివీధి పరిసరాల్లో విద్యుత్ ఉండదని, అందరూ గమనించాలని కోరారు.

నేటి నుంచి ఆధార్ శిబిరాలు

కంచిలి: ఈ నెల 22 నుంచి 25 వరకు మండలంలో వివిధ గ్రామాల్లో ఆధార్ మొబైల్ క్యాంపులు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సీహెచ్ శ్రీనివాస రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 22, 23 తేదీల్లో పోలేరు, బొగాబెణి, కేసరపడ సచివాలయాలు, 24, 25 తేదీల్లో కె.బి.నొగాం, కొల్లూరు, డి.జి.పురం సచివాలయాల వద్ద ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆధార్ మొబైల్ క్యాంపులు నిర్వహిస్తారని, వీటిని స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురంలో ఏర్పాటు చేసిన ఆధార్ ప్రత్యేక శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ ఎం.ఈశ్వరరావు కోరారు. బూర్జపాడు పంచాయతీ ప్రజలు 22,23 తేదీల్లో, తులసిగాం పంచాయతీ ప్రజలు 24, 25 తేదీల్లో ఆధార్ కేంద్రానికి వెళ్లాలని సూచించారు. ఆధార్ మొబైల్ లింక్, ఆధార్ ఈ–మెయిల్ ఐడీ లింక్, పేరు, పుట్టిన తేదీ మార్పు, చిరునామా మార్పు, ఆధార్ డాక్యుమెంట్ అప్‌డేట్, కొత్తగా ఆధార్ కార్డు నమోదు, బాల ఆధార్ చేసేందుకు అనుమతి ఉందన్నారు.

రేపు సంతబొమ్మాళిలో 12వ వార్డు పోలింగ్

అరసవల్లి: స్థానిక ఉప ఎన్నికల్లో భాగంగా అనివార్య కారణాలతో వాయిదా పడిన సంతబొమ్మాళి గ్రామ పంచాయతీ 12వ వార్డుకు బుధవారం పోలింగ్ జరుగుతుందని జిల్లా అదనపు ఎన్నికల అధికారి వి. రవికుమార్ తెలిపారు. ఎన్నికల నిబంధనల మేరకు ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరుగుతుందని పేర్కొన్నారు.

కంటి శస్త్రచికిత్సలకు 8 మంది ఎంపిక

టెక్కలి: ఇటీవల స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో భాగంగా శస్త్ర చికిత్సలకు ఎంపికైన ఎనిమిది మందిని సోమవారం విజయనగరం శ్రీవేంకటేశ్వర పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలించినట్లు సంఘం అధ్యక్షుడు రోణంకి రామచంద్రరావు తెలిపారు. ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించి మళ్లీ సురక్షితంగా తీసుకువచ్చేలా ఆసుపత్రి సిబ్బంది ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

అక్రమాలపై విచారణ చేపట్టాలి

కవిటి: మండలంలోని డి.గొనపపుట్టుగకు చెందిన శ్రీరామా మహిళా స్వయంశక్తి సంఘంలో నిధుల అక్రమ బదలాయింపులు, అవతవకలకు సంబంధించి శాఖాపరమైన విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని సంఘం ప్రతినిధులు కోరారు. ఈ మేరకు సోమవారం మండల పరిషత్ కార్యాలయం స్పందన కార్యక్రమంలో శ్రీరామా ఎస్‌హెచ్‌జీ సభ్యురాలు బొడ్డ రేణుక భర్త బొడ్డ చందనం ఈ అవకతవకలకు సంబంధించి విచారణ కోరుతూ ఫిర్యాదు అందించారు.